# <u>పత్రికా ప్రకటన</u>

తేది.05.08.2017.

# వనం మనం కార్యక్రమంలో భాగంగా "సీడ్స్ బాల్స్"ను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనం మనం కార్యక్రమంలో భాగంగా ది. 5. 8. 17న ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి కేతన కొండ సి. బి. ఆర్. అకాడమీలో సీడ్స్ బాల్స్‌ను నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు పరిశీలించగా, క్లీన్ అండ్ గ్రీన్ ఎన్విరాన్ మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ కొడాలి సుభాచంద్రబోస్, సి. బి. ఆర్. అకాడమీ యాజమాన్యం శ్రీ చలసాని బలరామయ్యలు సీడ్‌బాల్స్ తయారీ ప్రక్రియ మరియు ఉపయోగాల గురించి వివరించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్రీ డి. గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనం మనం, హరితాంధ్రప్రదేశ్ మరియు నీరు చెట్టు కార్యక్రమాల్లో భాగంగా బంకమట్టి మరియు ఇతర సేంద్రియ పదార్థాలను కలిపిన మిశ్రమంతో సైంటిఫిక్‌గా తయారు చేసిన సీడ్స్ బాల్స్‌ను పరిశీలించడం జరిగిందన్నారు. కొడాలి సుభాచంద్రబోస్, సి. బి. ఆర్. అకాడమీ యాజమాన్యం శ్రీ చలసాని బలరామయ్య తదితర బృందం ఈ సీడ్‌బాల్స్‌ను తయారు చేయడం అభినందనీయమన్నారు. కొండ ప్రాంతాలు, గుట్టలు, అడవులు మరియు ప్రతికూలమైన ప్రదేశాల్లో సీడ్‌బాల్స్‌ను నాటేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. మట్టి, ఇతర సేంద్రీయ పదార్థాలతో తయారు చేయడం వలన నీరు తగిలి త్వరితగతిన మొక్క రావడంతో పాటు ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటుందని వివరించారు.

ఆధునిక ప్రపంచంలో వృక్ష జాతి ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల గురించి అవగాహన కలిగించడం ద్వారా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని అందరూ కలసి భాగస్వాములుగా ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, ట్రెకర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కొండ ప్రాంతాల్లో నిర్ధారిత రూట్‌మ్యాప్ ఆధారంగా ఈ సీడ్ బాల్స్ నాటే ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్నదని తెలియజేస్తూ నగర పోలీస్ శాఖ తరపున పోలీస్ సిబ్బంది/కుటుంబాల ఈ ప్రక్రియలో పాల్గొంటారన్నారు.

*(మిగతా 2వ పేజీలో ...)*

ఈ ప్రక్రియ వర్షాకాలం ముగియక మునుపే మొదలుపెట్టాలని ఆయన తెలియజేశారు. నూతన రాజధాని అమారావతికి చుట్టు ప్రక్కల ఒక వైపు కృష్ణానది నీలం మరో వైపు పచ్చదనం కనిపించాలన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు సి.బి.ఆర్. అకాడమీలోని చదువుతున్న చిన్నారి విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీ కొడాలి సుభాచంద్రబోస్ గారు మాట్లాడుతూ... బంకమన్ను ఇతర సేంద్రీయ పదార్థాలతో తయారు చేసే ఈ సీడ్‌బాల్స్ కొండలు, గుట్టలలో వెదజల్లేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. సీడ్‌బాల్ నుండి మొక్క ప్రారంభ దశ నుండి ప్రతికూల పరిస్థితులలో ఏ ఆధారం లేకపోయినా సుమారు నాలుగైదు నెలల పాటు మొక్క బ్రతుకుతుందన్నారు. మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి మేలైన వేప, ఉసిరి, గానుగ, మారేడు, గంగరావి, వెలగ, సిమారుబా, కోసియో ఫిస్టులా స్పాతోడియా, బుద్దనట్ తదితర విత్తనాలను సేకరించి సీడ్ బాల్స్ తయారు చేస్తున్నామని, ప్రస్తుతం సుమారు 1.50 లక్షల సీడ్‌బాల్స్ తయారు చేయడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎన్విరాన్ మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ కొడాలి సుభాచంద్రబోస్, సి.బి.ఆర్. అకాడమీ యాజమాన్యం శ్రీ చలసాని బలరామయ్య, జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతి రాణా టాటా ఐపిఎస్, వెస్ట్‌జోన్ ఏసిపి, శ్రీ జి.రామకృష్ణ, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్ శ్రీ బి.గుణరామ్, ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, అకాడమీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --